సాక్షి 24|7

పశ్చిమగోదావరి

సోమవారం 1-1-2018



మద్యం మత్తులో వీరంగం

● కానిస్టేబుల్, ఎస్సైపై దాడి ● నిందితుడిపై కేసు నమోదు

తణుకు: విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందితోపాటు పట్టణ ఎస్సైపైనా ఒక వ్యక్తి తప్పతాగి దాడి చేసిన సంఘటన తణుకులో చోటుచేసుకుంది. తణుకు పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన జక్కంశెట్టి సాయికుమార్ అనే వ్యక్తి మద్యం తాగి గలాటా చేస్తున్నాడు. అక్కడే విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ నర్సింహమూర్తి, హోంగార్డు బోసు అతడిని వారించేందుకు ప్రయత్నించడంతో వారిపై దాడి చేశాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరుగుతున్న సమయంలో అక్కడకు వచ్చిన పట్టణ ఎస్సై డి.ఆదినారాయణ విషయం తెలుసుకునే లోపుగానే నిందితుడు సాయికుమార్ ఎస్సై ఆదినారాయణపైనా దురుసుగా ప్రవర్తించి చేయి చేసుకున్నాడు. దీంతో స్థానికులు పోలీసులనే కొడతావా అంటూ సాయికుమార్‌కు దేహశుద్ధి చేశారు. నిందితుడు సాయికుమార్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి అతనిపై కేసు నమోదు చేశారు. ఆదివారం న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్ విధించారు. నిందితుడు సాయికుమార్ ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లి ఐదు నెలల క్రితమే స్వదేశానికి వచ్చినట్టు తెలిసింది.


నిందితుడు సాయికుమార్

సాక్షి 24|7
పశ్చిమగోదావరి
సోమవారం 1-1-2018

ఆనంద ‘గోదా’వరి

హేలాపురిలో ఆదివారం ఆనంద గోదావరి ఉప్పొంగింది. అమెరికాలో స్థిరపడిన అక్కాచెల్లెళ్లు ప్రధాన పాత్రధారులుగా ప్రదర్శించిన గోదా కల్యాణం నృత్య రూపకం ఆకట్టుకుంది.

16లో..



కేరింత

అర్ధరాత్రి 12 గంటలకు కొత్త సంవత్సర ఆరంభ ఘడియల్లో ఏలూరులో యువకుల నవోత్సాహం ఇలా..



కోటి ఆశలతో..

- కొత్త సంవత్సరంలోకి ..
- ‘పశ్చిమ’ ప్రగతిపథం తొక్కేనా!
- పోలవరంపై వీడని అనుమానాలు
- రబీకి సాగునీటి ఎద్దడి
- మారనున్న రాజకీయ సమీకరణలు
- ఆశించిన ఫలితాలివ్వని 2017

నూతనోత్తేజం ఉప్పొంగింది. భవితపై కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి జిల్లా అడుగిడింది. గత కాలపు గమనాన్ని మననం చేసుకుంటూ ముందడుగుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో జిల్లా ప్రగతిపై ఓ విశ్లేషణ.

వివరాలు 7లో

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

తత్కాల్ బుకింగ్‌లో కొత్త ఫీచర్లు

నిడమర్రు: రైల్వేశాఖ తత్కాల్ టికెట్ల బుకింగ్‌లో జరుగుతున్న జాప్యాన్ని అధికమించేందుకు వెసులుబాటును తీసుకువచ్చింది. ముందు టికెట్లను బుక్ చేసుకోండి నగదు తర్వాత చెల్లించండి అంటోంది.

సమస్యలకు చెక్

ఏసీ తత్కాల్ టికెట్ల బుకింగ్ ఉదయం 10 గంటలకు, స్లీపర్ తరగతి తత్కాల్ టికెట్ల బుకింగ్ 11 గంటల నుంచి ప్రారంభం అవుతుందన్న సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో ఐఆర్సీటీసీ సైట్‌లోకి లాగిన్ అయినా తత్కాల్ టికెట్ల బుకింగ్ కోసం టికెట్లను సెలెక్ట్ చేసుకుని, పేర్లు, ఇతర వివరాలు ఇచ్చి పేమెంట్‌కు వెళ్లి, అది చెల్లింపయ్యే సరికి ఉన్న రిజర్వేషన్లు కాస్తా ఖాళీ అయిపోతున్నాయి. తక్కువ సీట్లు అందుబాటులో ఉండటం, అదే సమయంలో ఎక్కువ మంది వాటిని సొంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తుండటం.. ఈ సమయంలో సొమ్ముల చెల్లింపునకు చాలా సమయం తీసుకుంటుంది. దీంతో ఆలోపు టికెట్లు అమ్ముడుపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఐఆర్సీటీసీ తీసుకొచ్చిన తాజా ఫీచర్‌తో ఈ విధమైన ఇబ్బందులకు చెక్ పెట్టవచ్చు.

బుకింగ్ ఇలా..

తత్కాల్ టికెట్లను గతంలో మాదిరిగా బుక్ చేసుకోవచ్చు. ముందుగా ప్రయాణ తేదీ, రైలు, తత్కాల్ ఆప్షన్లను సెలెక్ట్ చేసుకున్న అనంతరం తర్వాత పేజీలో పేరు, వయసు తదితర వివరాలు ఇవ్వాలి. అనంతరం పేమెంట్ పేజీకి వెళుతుంది. అక్కడ ఎడమ చేతివైపు ఉండే ఆప్షన్లలో 'పే ఆన్ డెలివరీ / పే లేటర్' అనే అప్షన్ ఉంటుంది. దానిని ఎంచుకుంటే బుకింగ్ ప్రక్రియ వేగంగా చేసుకోవచ్చు.

పే ఆన్ డెలివరీ ఆప్షన్‌లో..

పే ఆన్ డెలివరీ / పే లేటర్ ఆప్షన్ సెలెక్ట్ చేసుకున్న తర్వాత. 'పే ఆన్ డెలివరీ ' (పవర్డ్ బై అండ్యూరిల్ టెక్నాలజీస్) అని ఒక ఆప్షన్. ఈపే ఆన్‌డెలివరీ ఆప్షన్ ఎంచుకుంటే మీ ఇంటికే తత్కాల్ టికెట్ తీసుకొచ్చి ఇస్తారు. అప్పటికప్పుడే నగదు లేదా కార్డు ద్వారా చెల్లించాలి. అలా కాకుండా ముందు టికెట్ బుక్ చేసుకుని తర్వాత సొమ్ములు చెల్లించాలనుకుంటే ఈపే లేటర్ ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి.

- పే ఆన్ డెలివరీ ఆప్షన్ ఎంచుకుంటే మేక్ పేమెంట్ ఆప్షన్‌ను ఒకే చేయాలి. అప్పుడు తర్వాత పేజీకి వెళుతుంది. చిన్న విండోలో నిబంధనలు దర్శనమిస్తాయి. అవన్నీ చదివి అర్థం చేసుకుని ఒకే చెబితే తర్వాత పేజీలో ప్రొఫైల్ డిటెల్స్, అడ్రస్ డిటైల్స్ ఉంటాయి. ఏ చిరునామాకు డెలివరీ చేయాలన్నది అడ్రస్ డిటైల్స్‌లో ఇవ్వాలి. ప్రొఫైల్ డిటైల్స్‌లో ఫోన్ నంబర్, మెయిల్ ఐడీ పేర్ల వివరాలు ఇవ్వాలి. ఈ వివరాలు ఒక్కసారి ఇస్తే సరిపోతుంది. ఆ తర్వాత నుంచి ఈ తరహా బుకింగ్ సమయంలో మొదటిసారి ఇచ్చిన వివరాలు తీసుకుంటుంది.
- టికెట్ బుక్ అయిన వెంటనే పీఎన్ఆర్ వివరాలతో ఈ టికెట్ ఎస్ఎంఎస్, ఈ మెయిల్‌కు వచ్చేస్తుంది. ఫిజికల్ కాపీని ఇంటికే పంపిస్తారు. అప్పుడు సొమ్ములు చెల్లించాలి. చెల్లించేందుకు నిరాకరిస్తే క్యాన్సిలేషన్ చార్జీలు వసూలుచేస్తారు. విఫలమైతే అకౌంట్ డీ యాక్టివేట్ చేసి చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారు. ఒక వేళ ప్రయాణం రానున్న 24 గంటల్లోపు ఉంటే ఈ మెయిల్‌కు వచ్చే పేమెంట్ లింక్ ద్వారా నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఎందుకంటే ఆలోపు డెలివరీ సాధ్యం కాదు గనుక. ఇంటికి వచ్చి సొమ్ములు తీసుకోవడం అన్నది బుకింగ్ తర్వాత 24 నుంచి 72 గంటల్లోపు ఉంటుంది. ప్రయాణ తేదీలోపు డబ్బులు చెల్లించకపోతే టికెట్ రద్దవుతుంది. క్యాన్సిలేషన్ చార్జీలు చెల్లించాలి. రిఫండ్ నగదు మన రావల్సి ఉంటే బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు.

పే లేటర్ ఆప్షన్‌లో..

ఈ పేలెటర్ ఆప్షన్‌లో టికెట్లను అప్పటికప్పుడు బుక్ చేసుకోవచ్చు. నగదు తర్వాత 14 రోజుల్లోపు చెల్లించాలి. ఇందుకుగాను మొత్తం టికెట్ విలువలో 3.5 శాతం చార్జీని అదనంగా వసూలుచేస్తారు. ఈ సదుపాయాన్ని అర్థశాస్త్ర ఫిన్‌టెక్ అనే సంస్థ సహకారంతో ఐఆర్సీటీసీ అందిస్తోంది. బుకింగ్ తర్వాత ఈ–మెయిల్‌కు పేమెంట్ లింక్ వస్తుంది. ఈ లింక్ ద్వారా 14 రోజుల్లోపు డబ్బులు చెల్లించొచ్చు. సొమ్ములు చెల్లించడంలో విఫలమైతే ఆనగదు మొత్తంపై 36 శాతం వార్షిక వడ్డీ ప్రకారం వసూలు చేస్తారు. ఐఆర్సీటీసీ ఖాతాను కూడా డీయాక్టివేట్ చేసేస్తారు.

ధరలు


చేపలు (భీమవరం) (కేజీ రూ.)
శీలావతి–105 కట్ల–105

వనామీ రొయ్యలు (భీమవరం)



30 కౌంటు 430, 40 కౌంటు 375
50 కౌంటు 345, 60 కౌంటు 315
70 కౌంటు 300, 80 కౌంటు 280
90 కౌంటు 260, 100 కౌంటు 240

నిమ్మకాయలు (ఏలూరు)



గరిష్ఠం : 1400 కనిష్ఠం : 800
సగటు : 1000

ఏలూరు వాతావరణం

గరిష్ఠం : 30.8 | కనిష్ఠం : 19.7

నేడు : ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదకరం. రాత్రి ఆకాశం నిర్మలం
గరిష్ఠం 31 డి.సె. కనిష్ఠం 19 డి.సె.

రేపు: పిల్ల గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదం. రాత్రి ఆకాశం నిర్మలం.
గరిష్ఠం 31 డి.సె. కనిష్ఠం 19 డి.సె.

బుధవారం : పిల్ల గాలులు వీస్తాయి. పాక్షికంగా మేఘావృతం. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదం. రాత్రి ఆకాశం నిర్మలం.
గరిష్ఠం 31 డి.సె. కనిష్ఠం 19 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.

రైల్వే సమాచారం

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం నుంచి విశాఖపట్నం వైపు

ట్రైన్ నం	పేరు	నుంచి-వరకు	సమయం
12728	గోదావరి ఎక్స్‌ప్రెస్	హైదరాబాద్– విశాఖపట్నం	00:40
12740	గరీబ్‌రథ్	సికింద్రాబాద్– విశాఖపట్నం	03:13
18048	అమరావతి	వాస్కోడిగామా– హౌరా(సోమ,బుధ, శుక్ర, శని)	04:17
12738	గౌతమి	సికింద్రాబాద్– కాకినాడ పోర్టు	04:38
17487	తిరుమల	తిరుపతి– విశాఖపట్నం	04:58
18510	నాందేడ్	నాందేడ్ – విశాఖపట్నం(సోమ, గురు, శుక్ర)	05:13
12829	సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్	చెన్నై– భువనేశ్వర్ (శని)	05:33
67300	పాసింజర్	విజయవాడ– రాజమండ్రి	06:58
12718	రత్నాచల్	విజయవాడ – విశాఖపట్నం	07:22
12840	మెయిల్	చెన్నై –హౌరా	07:58
18464	ప్రశాంతి	బెంగళూరు– భువనేశ్వర్	08:13
12864	లింక్	నిజాముద్దీన్–విశాఖపట్నం	08:23
13352	బొకారో	అలెప్పీ –టాటానగర్	08:48
17222	ఎల్‌టీటీ	లోకమాన్యతిలక్– కాకినాడ (సోమ, శుక్ర)	10:24
57225	పాసింజర్	విజయవాడ–విశాఖపట్నం	10:52
12864		యశ్వంత్‌పూర్–హౌరా	10:58
17238	సింహాద్రి	గుంటూరు– విశాఖపట్నం	11:13
12804	స్వర్ణజయంతి	నిజాముద్దీన్– విశాఖపట్నం(సోమ, గురు)	12:38
12806	జన్మభూమి	సికింద్రాబాద్– విశాఖపట్నం	14:58
57257	పాసింజర్	తిరుపతి– కాకినాడ పోర్టు	15:03
11019	కోనార్క్	ముంబై– భువనేశ్వర్	15:38
22808	ఏపీ ఎక్స్‌ప్రెస్	సంత్రాగచ్చి–చెన్నై(ఆది,గురు)	15:48
12842	కోరమాండల్	చెన్నై– హౌరా	1638
17205	షిర్డీ ఎక్స్‌ప్రెస్	సాయినగర్ షిర్డీ–కాకినాడ టౌన్(సో,బుధ,శుక్ర)	16:58
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్–హౌరా	18:14
57231	పాసింజర్	విజయవాడ–కాకినాడ పోర్టు	19:23
67261	పాసింజర్	విజయవాడ–రాజమండ్రి	20:43
12704	ఫలక్‌నుమా	సికింద్రాబాద్–హౌరా	22:59
57271	పాసింజర్	విజయవాడ– రాయగఢ	23:19

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్




మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్ట్రే
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రెసర్స్
ఉ.07.27 స్టార్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా



బంగారం (10 గ్రాములు)
(నరసాపురం)
24 క్యారెట్లు రూ. 29,880
22 క్యారెట్లు రూ. 27,980
వెండి(కిలో) రూ. 38,815

కొబ్బరి (పాలకొల్లు)
(వెయ్యింటికి)
పాతకాయ రూ. 11,000
కొత్తకాయ రూ. 9,600

సాక్షి

మన ఆచంట

5 పశ్చిమగోదావరి | సోమవారం | జనవరి | 1 | 2018

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849



వేణుగోపాలస్వామికి ధనుర్మాస పూజలు



పెనుగొండ: ఇలపర్రులోని రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం వేకువ జాము నుంచి స్వామి వారికి సహస్ర నామార్చనలు, అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమ పూజలు చేశారు. 108 కలశాలతో సామూహిక దంపత పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష తులసీ పూజ చేశారు. ఆలయ అర్చకులు పెద్దింటి కోదండ రామాచార్యులు అర్చకత్వంలో పూజలు కనుల పండువగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వేత్తలు భక్తి ప్రవచనాలు చేశారు. హోమం చేశారు. భారీ అన్న సమారాధన నిర్వహించారు.



ఇలపర్రులో స్వామికి పూజలు చేసిన దృశ్యం

పేద మహిళలకు చీరల పంపిణీ

ఆచంట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టీడీపీ నాయకుడు తమ్మినీడి కాశీ విశ్వేశ్వరరావు ఆదివారం వల్లూరులో పేదలకు చీరలు, మొక్కలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు ఆరుమిల్లి సుబ్బారావు, పాస్టర్ ఎన్వీ రావు పాల్గొన్నారు.





ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి



ఆచంటలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

ఆచంట: కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వైట్ల కిషోర్‌కుమార్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం కార్యకర్తల కోలాహలం మధ్య ఆయన కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు నెక్కంటి రామలింగేశ్వరరావు, మొనవర్తి రామారావు, కోట వెంకటేశ్వరరావు, అరిగెల సురేష్‌బాబు, ఎంపీటీసీ పెచ్చెట్టి సత్యనారాయణ, చెల్లెం వరప్రసాదు పాల్గొన్నారు.

రామాలయం వద్ద అన్న సమారాధన

ఆచంట: స్థానిక కాపులవీధి రామాలయం వద్ద ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం స్వామి ఆలయం వద్ద భక్తుల సహకారంతో పెద్ద ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. సోమవారంతో ఉత్సవాలు ముగియనున్నాయి.

కెవ్వు 'కేక్'





పెనుగొండ: కొత్త సంవత్సరానికి సిద్ధం చేసిన కేకులు కేక పుట్టించాయి. నూతన సంవత్సర వేడుకకు పెనుగొండలో కేకు తయారీదారులు పోటాపోటీగా కేకులను తీర్చిదిద్దారు. కేకులు, స్వీట్లు ప్రత్యేక ప్యాంకింగ్‌లతో ఆకట్టుకునేలా ఏర్పాటు చేశారు. పిల్లలు, పెద్దల మనసు దోచుకునేలా మిక్కీ మౌస్, ర్యాబిట్, వీణ, గార్డెన్ వంటి ఆకృతులతో కేకులు తయారు చేశారు. అయితే సాయంత్రం వరకూ అమ్మకాలు తక్కువగా ఉండడంతో నిరాశకు గురయ్యారు.

బాస్కెట్‌బాల్ విజేతలుగా వివేకానంద విద్యార్థులు



పెనుమంట్ర: మార్టేరులోని వివేకానంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బాస్కెట్‌బాల్ పోటీలలో విశేష ప్రతిభ కనబర్చారని పాఠశాల డైరెక్టర్ కోనాల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇటీవల జరిగిన తణుకు జోన్ స్థాయి ఆటల పోటీలలో వివేకానంద పాఠశాల విద్యార్థులు సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ టీమ్‌కు షేక్ మహ్మద్ అలీ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇదే పాఠశాల విద్యార్థులు జూనియర్స్ విభాగంలోనూ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ టీమ్‌కు పి.సోమిరెడ్డి కెప్టెన్‌గా వ్యవహరించాడు. పాఠశాల కరస్పాండెంట్ గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు జి. పెద్దిరాజు తదితరులు విజేతలను అభినందించారు.

తెలివిగల యువత బలవంతుని చేతిలో బాణాలు

పెనుమంట్ర: తెలివి కలిగిన యయయవ్వనస్తులు బలవంతుని చేతిలో బాణాలవలె లక్ష్యాలను సాధించగలరని ప్రముఖ దైవ సందేశకులు యేసు రత్నం, దొరబాబు, జాన్‌వెస్లీ పేర్కొన్నారు. మార్టేరు శివారు శనివారపుపేటలోని గాస్పెల్ చర్చిలో ఆదివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వారు ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ పవిత్ర ఆత్మతో దేవుని రాకకు సిద్ధపడి ఉండాలని వారు కోరారు. అలాగే తోటివారిని ఆదిరించే దయా హృదయం కలిగి ఉండాలన్నారు. స్థానిక దైవ సందేశకులు గుత్తుల సాల్మన్‌దొర, బాబ్జి, రోనాల్డ్, క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

పాపపరిహారం కోసమే క్రీస్తు జననం



ఆచంట: మానవుల పాపపరిహారం కోసమే ఏసుక్రీస్తు ఈ లోకాన జన్మించారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. వల్లూరు శివారు గెద్దాడవారిపాలెంలో క్రిస్మస్ వేడుక శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆనంద్‌ప్రకాష్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొని క్రీస్తును ఆరాధించారు. పాస్టర్లు చిట్టిబాబు, సీయోను, తిమోతి సంఘ పెద్దలు బ్రహ్మాజీ, ఆంజనేయులు, శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు వైట్ల కిషోర్‌కుమార్, చెల్లెం వరప్రసాదు, రాంబాబు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ నూతన సంవత్సర వేడుకలు

పెనుగొండ: పంచాయతీ పార్క్ వద్ద వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వాకర్స్ క్లబ్ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లిజూలీ సురేఖ, మాజీ సర్పంచ్ మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు పిల్లి వెంకట సత్తిరాజు, క్లబ్ అధ్యక్షుడు పల్లి వరప్రసాద్ బాబూరావు, కార్యదర్శి జవ్వాది వేణుగోపాలరావు, కోశాధికారి సూరి సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో నేడు నూతన వత్సర వేడుకలు

పెనుమంట్ర: మార్టేరులోని ఆచంట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు కేకును నియోజకవర్గ కన్వీనర్ కవురు శ్రీనివాస్ కట్ చేస్తారని, ఈకార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులంతా హాజరు కావాలని పార్టీ పెనుమంట్ర మండల అధ్యక్షుడు కర్రి వేణుబాబు కోరారు.

కోటి ఆశలతో..

సాక్షి ప్రతినిధి, ఏలూరు:

గత ఏడాది జిల్లా ప్రగతి అంతంతమాత్రమే. సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అత్యధిక సీట్లు కట్టబెట్టినా.. ఆ పార్టీ జిల్లాకు చేసిందేమీ లేదు. పోలవరంపై నీలినీడలు కమ్ముకున్నాయి. పట్టిసీమ ఎత్తిపోతల వల్ల గోదావరి డెల్టాలో సాగునీటి ఎద్దడి నెలకొంది. ఇతర అభివృద్ధి పనులూ ఆశించిన స్థాయిలో జరగలేదు. ఈ నేపథ్యంలో 2018లోనైనా జిల్లా ప్రగతి బాట పడుతుందా.. ఎన్నికలు సమీపిస్తుండడంతో అధికారపార్టీ కటాక్షిస్తుందా అన్న చర్చ సర్వత్రా జరుగుతోంది.

అయోమయంలో పోలవరం

'పోలవరం ఆంధ్రుల జీవనాడి. సోమవారాన్ని పోలవారంగా మార్చాం' అని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లలేకపోయారు. ప్రస్తుతం ప్రధాన కాంట్రాక్టర్‌పై ఓ బ్యాంకు దివాళా దరఖాస్తు దాఖలు చేయడంతో ప్రాజెక్టు అయోమయంలో పడింది. నిన్నటి వరకూ ప్రాజెక్టును తామే నిర్మిస్తామని గొప్పలు చెప్పిన చంద్రబాబు ఇప్పుడు ఆ బాధ్యతను కేంద్రంపైకి తోసే యత్నం చేస్తున్నారు.

రబీకి మరోసారి గండం

అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో ఏ అభివృద్ధి చేయని టీడీపీ నేతలు కొత్త సంవత్సరంలో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోనున్నారు. డెల్టా చరిత్రలోనే రెండోసారి రబీకి నీరివ్వలేని దుస్థితి ప్రస్తుతం నెలకొంది. 2015లోనూ ఇదే పరిస్థితి ఎదురైన సంగతి తెలిసిందే. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటిని తోడేసి కృష్ణాడెల్టాకు మళ్లించడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని రైతుల ఆందోళన.

మారనున్న రాజకీయ ముఖచిత్రం
పోరుబాటన వైఎస్సార్ సీపీ

ఇదిలా ఉంటే జిల్లా రాజకీయ ముఖచిత్రం మారనుంది. సర్కారు ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటాలు చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమరోత్సాహంతో ముందుకు దూసుకెళ్తోంది. 2017లో తుందుర్రు ఆక్వా ఫుడ్ పార్కుతోపాటు పలు ప్రజా ఉద్యమాలకు పార్టీ అండగా నిలబడి.. మంచి గుర్తింపు తెచ్చుకుంది. రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతోంది. రెండునెలల్లో ఆ పార్టీ అధినేత వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర జిల్లాకు రానుంది.

కుమ్ములాటల్లో అధికార పక్షం

ఇసుక, మట్టి దేనినీ వదలకుండా దోచుకోవడంపైనే దృష్టిపెట్టిన అధికారపార్టీలో కుమ్ములాటలు మొదలయ్యాయి. ఆ పార్టీ ప్రజాప్రతినిధులు రూ.వందల కోట్లు సంపాదించారన్న విమర్శలు మిన్నంటుతున్నాయి. దీంతో ఆ పార్టీనేతలు ప్రజలకు దూరమయ్యారు.

ప్రజాపోరాటాలతో వామపక్షాలు

మారిన రాజకీయపరిస్థితుల నేపథ్యంలో తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారిన వామపక్షాలు పూర్తిగా ప్రజా సమస్యలపైనే దృష్టిపెట్టాయి.

సొంతంగా ఎదగని బీజేపీ

ఓ ఎంపీ, ఓ మంత్రి ఉన్నా జిల్లా రాజకీయాలపై బీజేపీ తన ముద్ర వేయలేకపోయింది. సొంతంగా ఎదగలేకపోయింది.

అయోమయంలో జనసేన

2014 ఎన్నికలకు ముందే పుట్టినా తెలుగుదేశం, బీజేపీలకు మద్దతు ఇవ్వడానికే పరిమితమైన జనసేన ఇప్పటికీ ఒక రూపు తెచ్చుకోలేకపోయింది. పూర్తిగా అయోమయంలో ఉంది.

ప్రశాంతతే లక్ష్యం



జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే మా లక్ష్యం. అసాంఘిక శక్తులను ఏరిపారేస్తాం. కొత్త సంవత్సరంలో ప్రజలతో మమేకమై వారికి మెరుగైన సేవలందిస్తాం. దీనికోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశాం. రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టిపెట్టాం. మహిళలు, బాలలపై అకృత్యాలను అడ్డుకుంటాం. మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచుతాం. పోలవరం నిర్వాసితులను మధ్యవర్తులు, దళారులు మోసం చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. దీనిపై చర్యలు చేపడతాం.

– ఎం.రవిప్రకాష్, జిల్లా పోలీసు సూరింటెండెంట్





Praja Sankalpa Yaatra



నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



సంఘ మిత్రల సమస్యలు వింటూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామక
వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు





ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర







అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన

...రణం చేస్తున్న





మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



‘అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు’ అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

‘పట్టు’తప్పుతున్నాం!



‘పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టుగూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..’ అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్లబైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



‘అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా’ అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



‘డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం’ అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె



వేణుగోపాలస్వామికి ధనుర్మాస పూజలు



పెనుగొండ: ఇలపర్రులోని రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం వేకువ జాము నుంచి స్వామి వారికి సహస్ర నామార్చనలు, అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమ పూజలు చేశారు. 108 కలశాలతో సామూహిక దంపత పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష తులసీ పూజ చేశారు. ఆలయ అర్చకులు పెద్దింటి కోదండ రామాచార్యులు అర్చకత్వంలో పూజలు కనుల పండువగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వేత్తలు భక్తి ప్రవచనాలు చేశారు. హోమం చేశారు. భారీ అన్న సమారాధన నిర్వహించారు.



ఇలపర్రులో స్వామికి పూజలు చేసిన దృశ్యం

పేద మహిళలకు చీరల పంపిణీ

ఆచంట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టీడీపీ నాయకుడు తమ్మినీడి కాశీ విశ్వేశ్వరరావు ఆదివారం వల్లూరులో పేదలకు చీరలు, మొక్కలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు ఆరుమిల్లి సుబ్బారావు, పాస్టర్ ఎన్వీ రావు పాల్గొన్నారు.





సాక్షి క్లాసిఫైడ్స్

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రూ. 250 కోట్లతో ముస్లింల అభివృద్ధి

ఏలూరు (ఆర్ఆర్ పేట) : కొత్త ఏడాదిలో ముస్లింల అభివృద్ధి కోసం రూ.250 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు శాసన మండలి విప్, ఎమ్మెల్సీ ఎండీ షరీఫ్ తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లోని అంజుమన్ ముహాఫిజుల్ ఇస్లాం హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన స్థానిక ముస్లిం పెద్దలతో మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ 2017లో ముస్లింల అభివృద్ధి కోసం రూ.80 కోట్ల నిధులు వెచ్చించామన్నారు. ముస్లిం మహిళల స్వయం ఉపాధి కల్పన పథకంలో భాగంగా వారికి వివిధ వృత్తుల్లో శిక్షణ తరగతులు నిర్వహించి, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాజమండ్రిలో చర్చి మౌజన్ హత్య ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందచేశామని, అలాగే రూ.5 లక్షల పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా అంజుమన్ సంస్థ ప్రతినిధులు ఎస్ఎం అక్బర్, ఎండీ సాధిక్, ఎస్.ఖాదర్, మున్వర్ షరీఫ్, అస్లాం షరీఫ్, ఎస్కే ఖాసిం తదితరులు షరీఫ్‌ను దుశ్శాలువాతో సత్కరించారు.

సైకిల్‌పై శబరిమలకు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : ఏలూరుకు చెందిన కొంతమంది అయ్యప్ప మాలధారులు శబరిమలకు సైకిల్ యాత్ర ప్రారంభించారు. స్థానిక 48వ డివిజన్ లక్ష్మీవారపుపేటకు చెందిన గొందేసి గోవింద గురుస్వామి పర్యవేక్షణలో ఉదయం పడి పూజ నిర్వహించి అనంతరం ఈ సైకిల్ యాత్ర ప్రారంభించారు. యాత్ర నిర్వహిస్తున్న మాలధారుల్లో టీవీఎస్ఎన్ మూర్తి గతంలో శబరిమలకు పాదయాత్రగా వెళ్లి రాగా ప్రస్తుతం మరికొందరు మాలధారులతో సైకిల్‌యాత్ర ప్రారంభించారు. 1,270 కిలోమీటర్ల మేర యాత్ర సాగుతుందని మూర్తి స్వామి తెలిపారు. ఈ యాత్రలో యానా శ్రీనివాస్, చాగంటి దుర్గా ప్రసాద్, శాంతా శివశంకర్, శాంతా నాగేశ్వరరావు స్వాములు పాల్గొంటున్నారు.

నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల : శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక భక్తుడు ఆదివారం రూ.1,00,116లను విరాళంగా అందించారు. దేవరపల్లి మండలం సంగాయగూడెంకు చెందిన ఆచంట వెంకట సత్యకృష్ణ ఈ విరాళాన్ని సత్యన్నారాయణ, సోమమ్మల పేరున నిత్యాన్నదాన కార్యాలయంలో జమచేశారు. దాతకు ఆలయ అధికారులు విరాళం బాండ్‌ను అందించి, అభినందించారు. అనంతరం దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శన సదుపాయాన్ని కల్పించారు.

అ'పూర్వ' సమ్మేళనం

తాళ్లపూడి: ఎప్పుడో 30 ఏళ్ల నాటి విద్యార్థులు ఒకచోట సమావేశమై సందడి చేశారు. నాటి మధుర క్షణాలు గుర్తు చేసుకుని చిన్న పిల్లల్లా కేరింతలు కొట్టారు. తాళ్లపూడి పరస పద్మ రాజారావు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1987–1990 బ్యాచ్‌లో చదివిన విద్యార్థులంతా కలిశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సుమారు రూ.1.50 లక్షలతో మంచి నీటి బోరు వేయించడంతో పాటు, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి సర్పంచ్ నామనసుగుణ చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరం పూర్వ విద్యార్థులు నాడు చదువు చెప్పిన గురువులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆటపాటలతో సందడి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పూర్వ విద్యార్థులు ఆర్.జగన్నాథం, కంకిపాటి సాయి, ఇ.రవి, ఎ చంద్రగుప్త, ఇరాస్వామి, సుంకర గంగరాజు, నరహరి, సురేష్, జె సూర్య, యామిని, దుర్గ పాల్గొన్నారు.



తాళ్లపూడిలో ఆనాటి గురువులతో సమావేశమైన 1987–90 బ్యాచ్ విద్యార్థులు

గొప్ప అనుభూతినిచ్చింది



చిన్న నాటి స్నేహితులను కలుసుకోవడం గొప్ప అనుభూతిని మిగిల్చింది. ఒకరి యోగ క్షేమాలు ఒకరు అడిగి తెలుసుకోగలిగినందుకు చాలా సంతోషంగా ఉంది.

– జి.కనకదుర్గ, తాళ్లపూడి



ఉల్లాసంగా గడుపుతున్న పూర్వ విద్యార్థులు

గోష్పాదేశ్వరస్వామికి విశేష పూజలు

కొవ్వూరు: పట్టణంలో సంస్కృత పాఠశాల ప్రాంగణంలోని శ్రీలలిత, పార్వతీ సమేత గోష్పాదేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం విశేష పూజలు చేశారు. ఉదయం గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు జరిపారు. స్వామివారికి లక్ష బిల్వార్చన, అమ్మవార్లకు లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం రుద్ర హోమం, సీతారాములకు తులసి పూజ చేశారు. బుర్రా వెంకట రమణ దంపతుల చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మానేపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పమ్మి రవిబాబు, సినీ నటుడు లింగాల రామతీర్థ, చిట్టా భాస్కరం, దామరాజు సచ్చిదానంద, వైవీఎస్ కామేశ్వరరావు, అప్పల నరసింహమూర్తి, అప్పల అయ్యపురాజు తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారికి విశేష అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కొవ్వూరులో గోష్పాదేశ్వరస్వామికి అభిషేకాలు చేస్తున్న పండితులు

టీడీపీలో భగ్గుమన్న వర్గ విభేదాలు

- సోషల్ మీడియాలో పోస్టుపై మంత్రి అనుచరులు సీరియస్
- విక్రమాదిత్య యువసేన, నాయకులపై కేసు నమోదు!

తాళ్లపూడి: కొవ్వూరు నియోజకవర్గ టీడీపీలో వర్గ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఆ పార్టీ నేత అల్లూరి విక్రమాదిత్య వర్గంతో మంత్రి కేఎస్ జవహర్, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి వర్గీయుల మధ్య మాటల యుద్ధం గతంలో తీవ్రస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఫేస్‌బుక్‌లో విక్రమాదిత్య యువసేన పేరున పోస్టు పెట్టారని వారం రోజుల క్రితం కొవ్వూరు పట్టణ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మండలంలోని అన్నదేవరపేట గ్రామానికి చెందిన విక్రమాదిత్య వర్గానికి చెందిన తన్నీరు సుధీర్ చౌదరి మరికొంత మందిపై కేసు పెట్టడంతో వారిని అరెస్టు చేయడానికి పోలీసులు వచ్చారని తెలిపారు. బీర్ హెల్త్ డ్రింక్ అని ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ గతంలో చేసిన నేపథ్యంలో ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. దానినీ మంత్రి సీరియస్‌గా తీసుకున్నట్టు సమాచారం. దీంతో పార్టీలో అంతర్గత విభేదాలు కాస్తా రచ్చకెక్కాయి.

నేపథ్యం ఇలా..

చాగల్లు జెడ్పీటీసీ, యువ పారిశ్రామికవేత్త అల్లూరి విక్రమాదిత్య ఇటీవల పోచవరంలో చేసిన వ్యాఖ్యలపై చౌదరి, మంత్రి వర్గీయులు గుర్రుగా ఉన్నారు. చింతలపూడిలో భూములు కోల్పోతున్న రైతుల సమస్యను మంత్రి, నియోజకవర్గ నాయకులు పరిష్కరించడం లేదని విమర్శించారు. ఈ వ్యాఖ్యలు తమ నేత సుబ్బరాయ చౌదరిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలుగా వారు పరిగణిస్తున్నారు. ఆ వర్గీయులు వేగేశ్వరపురంలో విలేకరుల సమావేశం నిర్వహించి అల్లూరిపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో నవంబర్ 4న అన్నదేవరపేటలో ఇంటింటికీ టీడీపీలో మంత్రి పర్యటన జరుగుతుండగా కార్యకర్తలు నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. తోపులాటకు దారితీసింది. అనంతరం మంత్రి, పార్టీ నియోజకవర్గ నేతలు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫేస్‌బుక్‌లో పోస్టు చేయడం వివాదస్పదమైంది. కాగా పరువు రోడ్డున పడిందని ఆ పార్టీ శ్రేణులే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

నవోత్సాహం

- పండుగ వాతావరణంలో జిల్లా కేంద్రం
- ఆఫర్లతో ఆహ్వానం పలుకుతున్న రెస్టారెంట్లు



ప్యాకింగ్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న పండ్లు



బేకరీల్లో కేకులు కొనుగోలు చేస్తున్న ప్రజలు



రంగులు కొనుగోలు చేస్తున్న యువతులు

ఏలూరు(ఆర్ఆర్‌పేట)/ పెదవేగి రూరల్:

జిల్లా కేంద్రం ఏలూరు నగరంలో న్యూ ఇయర్ ఫీవర్ ప్రారంభమైంది. కోటి ఆశలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు నగర ప్రజలు సిద్ధమయ్యారు. నగరమంతా ఆదివారం పండుగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా పండ్లు, కేకులు, పుష్పగుచ్ఛాల అమ్మకాల కోసం ప్రత్యేక దుకాణాలు వెలిశాయి. ప్రతీ సెంటర్‌లో టెంట్‌లు వేసి అమ్మకాలు ప్రారంభించారు. మహిళలు తమ ఇళ్ల వద్ద నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ రంగవల్లులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగరంలోని వివిధ ప్రముఖ రెస్టారెంట్లు అనేక ఆఫర్లతో వినియోగదారులకు ఆహ్వానం పలుకుతున్నాయి. నూతన సంవత్సరాన్ని దైవ సన్నిధిలో గడిపేందుకు క్రైస్తవులు వేగంగా తమ పనులను ముగించుకుని చర్చిలకు వెళ్లేందుకు త్వరపడుతున్నారు. యువకులు బైక్‌లపై నగరమంతా తిరుగుతూ అందరికీ శుభాకాంక్షలు చెప్పారు. అర్ధరాత్రి 12 గంటలు కాగానే బాణసంచా కాల్చి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



ఏలూరు ఆర్ఆర్‌పేటలో న్యూ ఇయర్ సందడి



గులాబీలు



న్యూ ఇయర్ కేక్



కాంతులీనుతున్న విజయరాయి పునీత ఆంథోని దేవాలయం

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఏలూరు టౌన్: రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి కష్టాలు తెలుసుకుంటూ ... భవిష్యత్తులో మంచి రోజులు వస్తాయని భరోసా కల్పిస్తూ ప్రజాసంకల్ప యాత్ర చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) కోరారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

జిల్లాలో సెక్షన్ 30 అమలు

ఎస్పీ రవిప్రకాష్

ఏలూరు టౌన్: జిల్లాలో ర్యాలీలు, ధర్నాలు, సభలు, సమావేశాలపై మరో నెల రోజుల పాటు నిషేధం అమలులో ఉంటుందని ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఆదివారం రాత్రి చెప్పారు. సెక్షన్– 30 ఆఫ్ ఇండియన్ పోలీస్ యాక్ట్ 1861 మేరకు బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు. ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. లౌడ్‌స్పీకర్లు పెట్టి ప్రజలకు ఇబ్బందులు సృష్టించవద్దని, నిర్దేశిత సమయానికే సమావేశాలు ముగించాలన్నారు. పేకాట, కోడి పందేలు, గుండాట వంటి వాటిపై పోలీస్ అధికారులు ఆకస్మిక దాడులు చేపడతారని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు.

జోరుగా ఇసుక తవ్వకాలు

పెరవలి:

కానూరు–పెండ్యాల ఇసుక ర్యాంపులో ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఈ ఇసుక ర్యాంపు మళ్లీ తెరవడంతో ప్రజలకు ఇసుక కొరత తీరుతోంది. ఇక్కడ నుంచి నిత్యం 400 లారీలు, ట్రాక్టర్లతో ఇసుక ఎగుమతులు జరుగుతున్నాయి. ఇందులో కూలీలు 250 మందికి పైగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం తవ్వకాలు, ఎగుమతులు జరగడంతో వాహనదారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుకను పట్టుకెళ్తున్నారు. జిల్లాలో అన్ని ఇసుక ర్యాంపులు మూతపడటంతో ఇక్కడకు జిల్లా నలుమూలల నుంచి ఇసుక కోసం పెద్ద ఎత్తున వాహనాలు రావడంతో ర్యాంపు కిటకిటలాడుతోంది. వాహనాల రాకపోకలకు బాట ఏర్పాటు చేయడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పాయి.





కానూరు-పెండ్యాల ఇసుక ర్యాంపులో వాహనాలు, ఇసుక ఎగుమతి చేస్తున్న కూలీలు

పీఆర్‌సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

ఏలూరు(ఆర్ఆర్‌పేట): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పీఆర్‌సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరువు భత్యాన్ని కూడా ప్రకటించాలని కోరారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో జిల్లాలో ఖాళీగా ఉన్న హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను నెలవారీ పదోన్నతుల ద్వారా తక్షణం భర్తీ చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు. సీపీసీ రద్దుకై ఉమ్మడి పోరాటానికి పీఆర్‌టీయూ సిద్ధపడుతోందని పేర్కొన్నారు.

జన్మభూమి కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్

ఏలూరు(ఆర్ఆర్‌పేట): ఈ నెల 2 నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న జన్మభూమి– మా ఊరు కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించడానికి కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కంట్రోల్ రూమ్‌లో జిల్లాలోని 15 నియోజకవర్గాల వారీగా జన్మభూమి కార్యక్రమానికి సంబంధించి రోజువారీ కార్యక్రమ నిర్వహణ వివరాలను ఆయా నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలు, మండలాల నుంచి సేకరించేందుకు 15 మంది అధికారులు,త సిబ్బందిని నియమించారు. కంట్రోల్ రూమ్ పర్యవేక్షణకు సీపీఓ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ టీ సురేష్ కుమార్ (9849901482), అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్ అప్పల కొండ (9849901483)లను నియమించారు. ఈ కంట్రోల్ రూమ్ జిల్లా ప్రణాళికాధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో కొనసాగుతుందని చెప్పారు.

ఆదుకుంటున్న అంతరపంట

● కరివేపాకులో అంతరపంటగా బంతిపూల సాగు ● 11 ఎకరాల్లో ఓ రైతు వినూత్న ప్రయోగం

తాడేపల్లిగూడెం రూరల్ :

రైతు నిత్య కృషీవలుడు. అధికారులకు సైతం తెలియని ఎన్నో విషయాలను క్షేత్ర ప్రయోగాల ద్వారా తెలుసుకుంటూ సాగులో కొత్త ఒరవడిని తెస్తున్నారు. విద్య నేర్చిన అధికారుల కంటే రైతులే మేలు అన్న చందంగా ముందుకు సాగుతున్నారు. ఇప్పటి వరకు కొబ్బరి, పామాయిల్ తోటల్లో అంతర పంటగా కోకో సాగు చేయడం చూశాం. ఇటీవల కూరగాయల సాగులోనూ ఇదే తరహా తీరును రైతులు కనబరుస్తూ వస్తున్నారు. బెండ సాగు పూర్తి కాగానే ఆ పంటపై పాదులను వేస్తూ ప్రత్యామ్నాయ ఆదాయాన్ని సముపార్జిస్తున్నారు. ఈ కోవలోనే తాడేపల్లిగూడెం మండలం మారంపల్లి గ్రామానికి చెందిన సరిపల్లె సూర్యనారాయణ రాజు జగన్నాథపురంలోని తన సొంత భూమి 11 ఎకరాల్లో కరివేపాకు సాగు చేపట్టారు. దీనిలోనే అంతర పంటగా బంతి, చామంతి పూలను వేశారు. ఇలా కరివేపాకులో బంతి, చామంతి సాగు చేయడానికి ఒక కారణముందన్నారు రైతు సూర్య నారాయణరాజు. కరివేపాకుకు పట్టే పురుగును పూలపైకి మళ్లించేందుకు ఈ సాగు చేపట్టినట్టు పేర్కొన్నారు. తద్వారా కరివేపాకు సాగులో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, వీటి సాగు ద్వారా పలువురు గ్రామానికి చెందిన మహిళలు ఉపాధిని పొందుతున్నారు.





జగన్నాథపురంలో సాగుచేసిన కరివేపాకు, అంతరపంటగా బంతిపూల సాగు దృశ్యం

జిల్లాలో పెద్దేవం.. పశివేదల తర్వాత..!

జిల్లాలోని పెద్దేవం.. పశివేదల తర్వాత గూడెం మండలంలో ఇంత పెద్ద ఎత్తున కరివేపాకు సాగు చేపట్టడం విశేషం. విశాఖ జిల్లా నర్సీపట్నంలో సైతం ఈ సాగు పెద్ద ఎత్తున జరుగుతోంది. తర్వాతి స్థానంలో పశ్చిమగోదావరి జిల్లా నిలిచింది. సాగు చేపట్టిన తొలినాళ్లల్లో మాత్రమే పెట్టుబడులు పెట్టవలసి ఉంటుంది. తదుపరి వచ్చే పంట ద్వారా ఆదాయమే తప్ప పెట్టుబడులు పెట్టవలసిన అవసరం లేదు. పది నెలల్లో పంట చేతికొస్తుంది. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో కరివేపాకుకు మంచి డిమాండ్ ఉంటుందని సమాచారం.

ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి

విత్తనాలు, నాటడానికే రూ.లక్ష వరకు ఖర్చు అవుతుంది. పంట వేసిన తొలి నాళ్లలోనే పెట్టుబడి అవసరం ఉంటుంది. తదుపరి పెట్టుబడులు అవసరం లేదు. ఎకరానికి ఎలా లేదన్నా ఐదు టన్నుల వరకు దిగుబడి వస్తుంది. డిమాండ్‌ను బట్టి టన్ను రూ.5 వేల నుంచి 20 వేల రూపాయల వరకు కొనుగోలు చేస్తారు. విశాఖ జిల్లా నర్సీపట్నంలో కూడా ఇదే విధంగా సాగు చేపట్టాను. దిగుబడులు, ధర ఆశాజనకంగా ఉండటంతో ఇక్కడ చేపట్టాను.

–సరిపల్లె సూర్యనారాయణ రాజు, రైతు

హోరాహోరీగా బాస్కెట్‌బాల్ పోటీలు

ఏలూరు రూరల్:

ఆటలు పిల్లలను మానసికంగా, శారీరకంగా బలవంతులను చేస్తాయని డీఎస్‌డీఓ ఎస్‌ఏ అజీజ్ అన్నారు. ఆదివారం ఏలూరు కస్తూరిబా బాలికల పాఠశాలలో ఏలూరు నియోజకవర్గ బాస్కెట్‌బాల్ పోటీలు జరిగాయి. పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బడేటి వెంకట్రామయ్య, సాయ్ సెంటర్ ఇన్‌చార్జి కె.కొండలరావు, మాజీ డిప్యూటీ మేయర్ చోడె వెంకటరత్నంతో పాటు రిటైర్డ్ డీఎస్‌డీఓ కేటీఎస్ఆర్ ఆంజనేయులు పాల్గొని పిల్లలకు సూచనలు చేశారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ పోటీల్లో బాలికల విభాగంలో అల్లూరి సీతారామరాజు జట్టు, బాలుర విభాగంలో ఈదర సుబ్బమ్మ దేవి పాఠశాల జట్లు విజేతగా నిలిచాయి. హోరాహోరీగా సాగిన సీనియర్ పురుషుల విభాగం ఫైనల్ మ్యాచ్ పిల్లలు, పెద్దలను ఆకట్టుకుంది. ఇందులో ఏలూరు బ్యాడ్‌బాయ్స్ జట్టు గాంధీ ఆంధ్ర జాతీయ మహా విద్యాలయం పాఠశాల జట్టుపై విజయం సాధించింది. బాలికల విభాగంలో జి.నాగదుర్గ డైనమిక్ గరల్, బాలుర విభాగంలో పవన్ సూపర్ కిడ్ అవార్డులు అందుకున్నారు. సీనియర్ విభాగంలో రత్నకుమార్ ఉత్తమ క్రీడాకారుడు అవార్డు అందుకున్నాడు. వేంగి బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాగిన ఈ పోటీలకు సూర్య ఎంటర్‌ప్రైజస్, రెడ్డి అనురాధ స్వచ్ఛంద సంస్థ సహకారం అందించిందని అసోసియేషన్ కార్యదర్శి కె.అప్పలరాజు చెప్పారు. పోటీల నిర్వహణలో జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎంఎన్ శ్రీనివాస్‌కుమార్, మురళీకృష్ణ, ప్రసన్న, మాధవీలత, గవ్వ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఫైనల్‌లో తలపడుతున్న బాలికల జట్లు

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

తణుకు: జిల్లాలో వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు యువకులు మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. తణుకు మండలం వేల్పూరు గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దివ్యాంగుడు మృతిచెందాడు. పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామానికి చెందిన తానేటి అనిల్‌బాబు(32) ఆదివారం బంధువులు ఇంటికి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా గుర్తుతెలియని బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన అనిల్‌బాబును చికిత్స నిమిత్తం తణుకులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై సీహెచ్‌వీ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మరో ప్రమాదంలో..

తణుకు పట్టణ పరిధిలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన పప్పొప్పుల చిన వెంకట రామాంజనేయులు(20) అనే యువకుడు మృతిచెందాడు. పాస్‌పోర్టు పని నిమిత్తం తణుకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని స్థానికులు తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికి రామాంజనేయులు మృతిచెందాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



మృతిచెందిన దివ్యాంగుడు అనిల్‌బాబు(32)

ప్రత్యేక రక్షణ దళం సైకిల్ యాత్ర



సైకిల్ ర్యాలీ ప్రారంభ కార్యక్రమంలో ఏఎస్పీ రత్న, ఏపీఎస్‌పీఎఫ్ డీఐజీ ఏసురత్నం, విజయవాడ జోన్ కమాండెంట్ కేఎన్ రావు

ఏలూరు టౌన్: పర్యావరణ పరిరక్షణ–ఆరోగ్య సంరక్షణ అనే నినాదంతో ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 1,168 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని ఏపీ ప్రత్యేక రక్షణ దళం(ఎస్‌పీఎఫ్) చేపట్టినట్టు దళం డీఐజీ ఏసురత్నం, విజయవాడ జోన్ కమాండెంట్ కేఎన్ రావు తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో ఏఎస్పీ వి.రత్న ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. శ్రీకాకుళం నుంచి ప్రారంభమైన ర్యాలీ శనివారం మధ్యాహ్నం ఏలూరు చేరుకుంది. ఆదివారం ఉదయం ఏలూరు నుంచి గుంటూరుకు బయలుదేరింది. ఏసురత్నం, కేఎన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వ శాఖ ఈ విధంగా ప్రజలకు సైకిల్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేస్తోందని తెలిపారు. ర్యాలీకి ఎస్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ ప్రోత్సాహం అందించారని వివరించారు. ర్యాలీకి ఎస్‌పీఎఫ్ డీఎస్పీ సత్యం నాయకత్వం వహిస్తున్నారు. ఏఆర్ ఎస్పీ ఎం.మహేష్‌కుమార్, ఏలూరు డీఎస్పీ కె.ఈశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ వీఎస్ వాసన్, జిల్లా పోలీసు అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కే.నాగరాజు, తదితరులు పాల్గొన్నాను.

కోటసత్తెమ్మ ఆదాయం రూ.37,516

నిడదవోలు రూరల్: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న కోట సత్తెమ్మ ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తరలివచ్చి అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేసి భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అమ్మవారికి వివిధ రూపాల్లో రూ.37,516 ఆదాయం సమకూరింది. దీనిలో అమ్మవారి దర్శనంతో రూ.4,500, టికెట్లు, ఫొటోలు విక్రయించడంతో రూ.10,500, ప్రసాదం అమ్మకం వల్ల రూ.11 వేలు, నిత్య అన్నదాన ట్రస్టుకు రూ.వెయ్యి, తొమ్మిది అంతస్తుల రాజగోపురం నిర్మాణానికి రూ.10,516 ఆదాయం వచ్చింది. రాజగోపురం నిర్మాణానికి హైదరాబాద్ వాస్తవ్యులు రూ.10,516 విరాళంగా ఇచ్చినట్టు ఆలయ ఈఓ పి.లోకేశ్వరి పేర్కొన్నారు. అర్చకులు అప్పారావు శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మకర్తల మండలి సభ్యులు డి.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో కోట సత్తెమ్మ

మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులు

ఏలూరు(ఆర్ఆర్‌పేట): ఈనెల 2వ తేదీ నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి ఏలూరు నగరంతో పాటు జిల్లాలోని 8 మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరు నగరపాలక సంస్థకు డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి (9573216007), భీమవరం మున్సిపాలిటీకి ఆగ్రోనమీ డీడీఏ టి.సుధారాణి (8886613024), జంగారెడ్డి గూడెం నగర పంచాయతీకి డివిజనల్ పంచాయతీ అధికారి వై.అమ్మాజీ (9441638669), కొవ్వూరుకు డ్వామా ఏపీడీ ఎస్‌వీవీ సత్యనారాయణ బాబు(9704600517), నరసాపురానికి లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ ఎం.వెంకట్రావు (9398145564), నిడదవోలుకు డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.మోహనరావు(9441143266), పాలకొల్లుకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ దుర్గాప్రసాద్ (9491000613), తాడేపల్లిగూడెంకు వ్యవసాయ శిక్షణా కేంద్రం డీడీ జగ్గారావు(8886613014), తణుకు మున్సిపల్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.పార్ధసారథి(8886613005)ను నియమించారు.

పేకాట శిబిరంపై దాడి

తొమ్మిది మంది అరెస్ట్ .. రూ.23, 500 నగదు స్వాధీనం

కొవ్వూరు: మండలంలోని మద్దూరులో ఆదివారం సాయంత్రం పేకాడుతున్న తొమ్మిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై జె.సతీష్ ఆదివారం తెలిపారు. వీరి నుంచి రూ.23,500 నగదు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. నిందితులను సోమవారం కోర్టుకు హాజరు పరచనున్నామన్నారు.





కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం

- కళకళలాడిన బేకరీలు, హోటల్స్
- సామాజిక మాధ్యమాల ద్వారానే శుభాకాంక్షలు


ఆచంట సెంటరులో జోరుగా రంగుల అమ్మకాలు


ఆచంట సెంటరులో కేకల ప్రత్యేక స్టాల్

ఆచంట:

గత జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని కోటి ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. స్నేహితులు, బంధువులు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపేందుకు విరివిగా వినియోగించే గ్రీటింగ్ కార్డులు ఈ ఏడాది మార్కెట్లో కానరాలేదు. నాయకులు, ప్రజా ప్రతినిధులకు గ్రీటింగ్స్ చెప్పేందుకు పూలదండలు, బొకేల దుకాణాలు వెలిశాయి. వీటిని అధికంగా కొనుగోలు చేసే అవకాశం ఉండడంతో వ్యాపారులు అధిక సంఖ్యలో అందుబాటులో ఉంచారు. దీంతో పాటు 2017కు ఘనంగా వీడ్కోలు పలికేందుకు యువత ఎంజాయ్ చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. మహిళలు ఇళ్ల వద్ద న్యూఇయర్‌కు స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. ఆచంట సెంటరులో తాత్కాలిక స్టాల్స్‌తో కళకళలాడింది. పండ్లు, కేక్‌ల అమ్మకాలు జోరుగా సాగాయి. కేక్ ధర కేజీ రూ.120 నుంచి రూ.140 మధ్య విక్రయించారు. పండ్లలో ఆపిల్ ధర కొండెక్కింది. డజను రూ.200 నుంచి రూ.400 వరకూ ధర పలికాయి. కమలాలు డజను రూ.80 నుంచి రూ.180 వరకూ విక్రయించారు. బొకేలు రూ.100 నుంచి రూ. 250 వరకూ అమ్మకాలు సాగించారు. పూలు మూర రూ.30 నుంచి రూ.50 వరకూ విక్రయించారు.

వెలిసిన బిర్యానీ పాయింట్లు.. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక బిర్యానీ పాయింట్లు వెలిశాయి. ఫ్యామిలీ ప్యాక్‌లు ప్యాకేజీ ధరల్లో అందించారు. హోటల్స్‌లో రక రకాల నాన్‌వెజ్ వంటకాలు సిద్ధం చేశారు. యువత ఆదివారం సాయంత్రం నుంచే బైక్‌లపై హల్ చల్ చేశారు. మద్యం దుకాణాల వద్ద బారులు తీరి కనిపించారు.

సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు.. గతంలో కీలక పాత్ర పోషించిన గ్రీటింగ్ కార్డులు దాదాపు కనుమరుగు కావడంతో ఇప్పుడు ఫేస్‌బుక్, వాట్సాప్‌ల ద్వారా గ్రీటింగ్స్ చెప్పుకుంటున్నారు. డైరీల అమ్మకాలు కూడా బాగా పడిపోయాయని వ్యాపారులు తెలిపారు.

నేడు నేతల ఇంట సందడి.. నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి పితాని సత్యనారాయణ సోమవారం ఉదయం స్వగ్రామమైన పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో అందుబాటులో ఉండనున్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాసు మార్టేరులోని పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

న్యూ ఇయర్ హంగామా

పెనుగొండ: పెనుగొండ మండలంలో న్యూ ఇయర్ హంగమా నెలకొంది. ఆదివారం సాయంత్రం నుంచి యువకులు ఉత్సాహంతో ఉరకలు వేసారు. బిరియాని, జాయింట్లు, కబాబ్‌ల దుకాణాలు ఇబ్బడి ముబ్బడిగా వెలిశాయి. వీటితో పాటు రంగు రంగుల ముగ్గుల కోసం రంగుల దుకాణాలు విరివిగా పెట్టారు. ఆదివారం రాత్రి వీధుల్లో యువకులు ఉత్సాహంగా తిరుగుతూ 2018 కు ఘనస్వాగతం పలికారు.















ఆలయాల్లో కానరాని న్యూ ఇయర్ సందడి

- హైకోర్టు ఉత్తర్వులతో చెక్
- నేడు పెద్ద ఎత్తున శ్రీవారిని దర్శించుకోనున్న భక్తులు





శ్రీవారి క్షేత్రానికి ఆదివారం రాత్రికే చేరుకున్న భక్తులు, ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో ముక్కోటికి ఏర్పాటు చేసిన క్యూలైన్లను తొలగించిన దృశ్యం

ద్వారకాతిరుమల: రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం దేవాదాయశాఖ నిర్ణయాన్ని సమర్థిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రముఖ ఆలయాల్లో నూతన సంవత్సర శోభ కానరావడం లేదు. అయితే ఈ విషయంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు ఉండటంతో కొత్త ఏడాది తొలిరోజు తమ ఇష్ట దైవాలను దర్శించేందుకు భారీగా భక్తులు తరలివస్తే పరిస్థితి ఏమిటన్నది సందిగ్ధంగా మారింది. రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రముఖ ఆలయాల్లో కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని విశేష సంఖ్యలో భక్తులు రావడం, అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయడం సాధారణం. ఆలయాన్ని సుందరీకరించడంతో పాటు, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, షామియాన పందిళ్లు వంటివి ఏర్పాటు చేసేవారు. అయితే ఈ సారి ఆ ఏర్పాట్లేమీ ఏ ఆలయంలోను కానరావడం లేదు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటైన ద్వారకాతిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయంలో న్యూ ఇయర్ సందర్భంగా ఏటా అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసేవారు. పచ్చని తోరణాలు, అరటి బోదెలు, పుష్పమాలికలతో ఆలయం శోభాయమానంగా కనిపించేది. భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు వంటివి ఏర్పాటు చేసేవారు. అయితే అటువంటివేమీ ఏర్పాటు చేయొద్దని, అనవసర ఖర్చులు చేయొద్దంటూ దేవాదాయశాఖ తాజాగా నిర్ణయం తీసుకోవడంతో శ్రీవారి ఆలయంలో న్యూ ఇయర్ సందడి కనుమరుగైంది. ప్రతి ఏడాది ముక్కోటికి చేసే ప్రత్యేక ఏర్పాట్లను ఆ తరువాత వచ్చే న్యూ ఇయర్ తొలిరోజు వరకు దేవస్థానం కొనసాగించేది. ఈ సారి ఉన్నతాధికారుల ఉత్తర్వులకు లోబడి ముక్కోటికి చేసిన ఏర్పాట్లను సైతం తొలగించారు. ఇదిలా ఉంటే జనవరి 1న శ్రీవారిని దర్శించాలన్న ఉద్దేశ్యంతో ఆదివారం సాయంత్రానికే క్షేత్రానికి పెద్ద ఎత్తున భక్తులు చేరుకున్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు 18 నమూనాలు ఎంపిక

పాలకొల్లు అర్బన్ : ఉల్లంపర్రు మాంటిస్సోరి స్కూల్‌లో డిసెంబరు 29, 30 తేదీల్లో నిర్వహించిన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో నమూనాల నుంచి వ్యక్తిగతం, గ్రూప్ ఉపాధ్యాయ విభాగాల నుంచి ఆరు చొప్పున 18 ఎగ్జిబిట్స్ ఎంపిక చేసినట్టు డీవైఈఓ మద్దూరి సూర్యనారాయణమూర్తి తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి 435 నమూనాలను ప్రదర్శించగా వాటి నుంచి 18 ఎంపిక చేశామని, వీటిని జనవరి 4, 5 తేదీల్లో నెల్లూరులోజరిగే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించనున్నట్టు చెప్పారు. వ్యక్తిగత విభాగంలో వి.సురేష్ (మోర్త, జెడ్పీ హైస్కూల్), ఏఎస్ఎస్ సాక్ష్మి (విశ్వకవి హైస్కూల్, భీమవరం), ఎ.యశ్వంత్ (మాంటిస్సోరి స్కూల్, ఉల్లంపర్రు), ఎం.గంగాభవాని (జెడ్పీ హైస్కూల్, మద్దూరు), కేఏఎస్ భాష్యం (జెడ్పీ హైస్కూల్, తణుకు), బి.సాల్మన్‌రాజు (ఎంపీఎల్ హెచ్ఎస్, చినరంగనిపాలెం) ఎంపిక చేశారు. విద్యార్థుల గ్రూపు విభాగం నుంచి రూపొందించిన నమూనాల్లో బీకేవీ సత్య (జెడ్పీ హైస్కూల్, పెదనింద్రకొలను), ఎన్ఆర్వీ సత్యవతి, ఎస్ఎస్‌వీఎస్ వైష్ణవి (జెడ్పీ హైస్కూల్, చిననింద్రకొలను), జీసీహెచ్ఎస్ విద్యాసాగర్, సంతోష్ (జెడ్పీ హైస్కూల్, కైకరం), కేఎల్ సాయికుమార్, ఆర్.రాజ్‌పాల్(జెడ్పీ హైస్కూల్, వీరవాసరం), కె.రాజేష్, ఎంవీఎస్ఆర్‌కే పంచముఖం (రూట్స్ స్కూల్, తణుకు)ను ఎంపిక చేశారు. ఉపాధ్యాయ విభాగం నుంచి ఎం.ఏడుకొండలు (జెడ్పీ హైస్కూల్, తేతలి), పీఎన్‌వీ సత్యనారాయణ (జెడ్పీ హైస్కూల్, దెందులూరు), కేఎస్ఆర్ ఆంజనేయులు (జెడ్పీ హైస్కూల్, మద్దూరు) బి.వెంకటేశ్వరరావు (జెడ్పీ హైస్కూల్, రామన్నగూడెం) వీవీవీఎస్ నారాయణమూర్తి (ఎస్‌పీవీకేఆర్ హైస్కూల్, దొమ్మేరు) ఎం.వెంకటస్వామి (జెడ్పీ హైస్కూల్, చెరుకుమిల్లి)ని ఎంపిక చేశారు. విజేతలను ఎమ్మెల్సీ అంగర రామమోహన్ అభినందించారు. మాంటిస్సోరీ స్కూల్ అధిపతులు ఎంఎస్ వాసు, ఎం.రాంప్రసాద్, ప్రిన్సిపల్ ఎస్.వసంతలక్ష్మిని డీవైఈవో సత్కరించారు.

వహ్వా.. గోదా కల్యాణం

అబ్బురపరిచిన నృత్య రూపకం



గోదా కల్యాణం నృత్య రూపకంలోని ఓ దృశ్యం

ఏలూరు(ఆర్ఆర్‌పేట):

అమెరికా నివాసితులు, అక్కచెల్లెళ్లయిన చదలవాడ శ్రీలహైందవి రంగనాథ స్వామిగా, చదలవాడ శ్రియలలిత గోదాదేవి పాత్రలతో గోదా కల్యాణం రూపకాన్ని ఆద్యంతం రక్తి కట్టించారు. ఏలూరుకు చెందిన హిందూ యువజన సంఘం, కేవీఎస్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా ప్రదర్శించిన గోదా కళ్యాణం కూచిపూడి నృత్య రూపకం ప్రేక్షకులను అబ్బురపరిచింది.

ప్రముఖ సినీ నృత్య దర్శకుడు, నాట్యాచార్య కేవీ సత్యనారాయణ నృత్య దర్శకత్వంలో ఈ రూపకాన్ని రూపొందించారు. విష్ణుమూర్తిగా శ్రీనివాస్, బ్రహ్మగా సాయి మనోజ్, పార్వతిగా లోహిత, శివునిగా వెంకట్, సరస్వతిగా అంజలితో పాటు ఫ్లోరిడాకు చెందిన గీతారాజ్ ఇతర పాత్రలతో సహకరించారు. గోదాదేవి ధనుర్మాసంలో శ్రీ మహావిష్ణువును సేవించి వివాహమాడిన వైనాన్ని కళ్లకు కట్టినట్టు కూచిపూడి నృత్య రీతిలో అద్భుతమైన హావభావాలు, పద విన్యాసాలతో ప్రేక్షకులను కట్టి పడేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, రాష్ట్ర చలనచిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ అంబికా కృష్ణ, ఉషా గ్రూప్ సంస్థల చైర్మన్ ఉషా బాలకృష్ణారావు, హిందూ యువజన సంఘం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వేణుగోపాల్ లునాని తదితరులు పాల్గొన్నారు. ముందుగా కళాకారులు, ఆయా సంస్థల ప్రతినిధులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుక నిర్వహించారు.

విజయానికి క్రమశిక్షణ, సత్ప్రవర్తనా ముఖ్యమే

ప్రత్యేక వసతి గృహ బాలలకు ఆర్సీఎం ఏలూరు పీఠాధిపతి దుప్పట్ల పంపిణీ



శనివారపుపేట ప్రత్యేక బాలుర వసతి గృహంలో కేక్ కట్‌చేస్తున్న ఆర్సీఎం ఏలూరు పీఠాధిపతి జయరాజు



వసతి గృహంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నూతన సంవత్సర ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం నింపాలని, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన, సత్ప్రవర్తనతో చేసే ఏ పనైనా విజయవంతమవుతుందని ఆర్సీఎం ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు అన్నారు. శనివారపుపేటలోని ప్రత్యేక బాలుర వసతి గృహంలో నూతన సంవత్సర వేడుక ఆదివారం నిర్వహించారు. బిషప్ జయరావు, ఆర్సీఎం పాఠశాలల డీజీఎం ఫాదర్ మోజెస్, ఏలూరు పీఠం ప్రొక్యూరేటర్ ఫాదర్ ఇమ్మానియేలు, ఫాదర్ అమ్మన్‌రాజుకు బాలురు గౌరవ స్వాగతం పలికారు. బాలలతో కలసి బిషప్ జయరావు కేక్ కట్ చేశారు. అనంతరం 200 మంది హాస్టల్ బాలురకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాదర్లు మోజెస్, ఇమ్మానియేల్ మాట్లాడుతూ ప్రత్యేక బాలుర వసతి గృహం అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు.

జాతీయస్థాయి పరుగు పోటీలకు అఖిల్‌గౌతమ్



జాతీయ స్థాయి పరుగు పోటీలకు ఎంపికైన అఖిల్‌గౌతమ్

పెనుమంట్ర : పెనుమంట్ర మండలం బ్రాహ్మణచెరువుకు చెందిన బళ్ల అఖిల్‌గౌతమ్ స్టేట్ ఒలింపిక్ స్టూడెంట్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచాడు. ఇటీవల బి.టెక్ పూర్తిచేసిన గౌతమ్ ప్రస్తుతం తిరుపతిలో శిక్షణ పొందుతున్నాడు. ఈ నెల 23, 24 తేదీల్లో చీరాలలో నిర్వహించిన మీట్‌లో 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకం అందుకున్నాడు. తద్వారా అఖిల్ జనవరిలో హర్యానాలో నిర్వహించే జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యాడని అతని తల్లిదండ్రులు ప్రమీల, కరుణాకర్ చెప్పారు.

'కొండముచ్చు'ట



పెరవలి: ఎక్కడి నుంచి వచ్చిందో ఏమో ఓ కొండముచ్చు పెరవలి మండలం ముక్కామలలో ఆదివారం సందడి చేసింది. స్థానిక తూము సెంటరు వద్ద జనసంచారం ఉన్నా బెదరక అక్కడే రెండు గంటలపాటు గడిపింది. ప్రజలు ముచ్చటపడి అరటిపండ్లు ఇస్తే తింది. ఈ కొండముచ్చును చూసేందుకు స్థానికులు అధిక సంఖ్యలో గుమిగూడటంతో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది.

గోరంతలను కొండంతలుగా చెప్పడమే 'అతిశయోక్తి'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా



అమరావతి

సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)

♦ **కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.

2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.

3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.

4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.

5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హారిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

♦ **కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం వినువీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.

2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను.
అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.

3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.

4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.

5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.

6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. భయపడు = భయము + పడు –పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు –పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు –పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి –అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు –పడ్వాదుల సంధి

♦ **కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. 'నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను' అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.

2. 'నీకివ్వాల్సింది ఏమీలేదు' అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

♦ **కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.

2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. 'భానుప్రకాశ్ ఊరికెళ్లాడు' అని వాళ్లమ్మ చెప్పింది.

3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరను కుంటున్నారు.

♦ **కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.**

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: విషయాన్ని ఉన్నదాని కంటె ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

కందం: చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీథిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
సమన్వయం: హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

మాతృభావన

ప్రకృతి పదాలు – వికృతి పదాలు

1. రాజ్ఞి – రాణి	2. ఆజ్ఞ – ఆన
3. ఛాయ – చాయ	4. రత్నము – రతనము
5. భక్తి – బత్తి	6. గౌరవము – గారవము
7. బ్రహ్మ – బమ్మ / బొమ్మ	8. పుణ్యము – పున్నెము
9. జ్యోతి – జోతి	10. రాశి – రాసి
11. గృహము – గీము	12. దోషము – దోసము
13. అంబ– అమ్మ	14. భాగ్యము – బాగ్గెము

వ్యుత్పత్త్యర్థాలు

వ్యుత్పత్తి పదం	వ్యుత్పత్తి	అర్థం
1. శివుడు	సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు	ఈశ్వరుడు
2. పతివ్రత	పతిని సేవించడమే వ్రతంగా కలిగినది	సాధ్వి
3. పురంధ్రి	గృహమును ధరించునది	ఇల్లాలు
4. అంగన	శ్రేష్ఠమైన అవయవాలు కలది	స్త్రీ

నానార్థాలు

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

♦ **కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.**

'అనుచున్ జేవుఱు మీఱు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోన్సలేశున్ జూడన్ ...'
అలంకారం: స్వభావోక్తి
లక్షణం: జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.**

1.

మ	స	జ	స	త	త	గ
U U U	I I U	I U I	I I U	U U I	U U I	U

ఆయేమీ యొకరా ణివాస మునుబు ణ్యావాస మున్దెచ్చి నా
పద్యం: శార్దూలాం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2.

స	భ	ర	న	మ	య	వ
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U

అనల జ్యోతుల నీపతి వ్రతలఁ బాపాచా రులైడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.**

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము – సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము – గుణ సంధి
3. స్నిగ్ధాంబుధ = స్నిగ్ధ + అంబుధ – సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం – గుణసంధి
5. గుణౌద్ధత్యం = గుణ + ఔద్ధత్యం – వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి – వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి – ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల – త్రిక సంధి
9. భక్తురాలు = భక్త + ఆలు – రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు – రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు – రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల – లులనల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు – లులనల సంధి
14. సమయాన = సమయము + న – లులనల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం – అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం –అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు – అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము – అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి – అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు – అనునాసిక సంధి

జానపదుని జాబు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. ఆహాహా = ఆహా + ఆహా – ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి – ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ – ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు – ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ – ప్రాతాది సంధి
6. పూఁదోట = పూవు + తోట – ప్రాతాది సంధి
పూ + తోట – సరళాదేశ సంధి
7. మీఁగడ = మీదు + కడ – ప్రాతాది సంధి
మీ + కడ – సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు – ప్రాతాది సంధి
కెం + తామరలు – సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు – ప్రాతాది సంధి
ప్రా + ఇల్లు – యడాగమ సంధి

♦ **కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.**

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.
2. వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.
3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

♦. **కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1. రామకృష్ణారెడ్డి గురువు. వేంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వేంకటరమణలు గురుశిష్యులు.
2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.
3. హారికకు పాడటమంటే ఆసక్తి. హారికకు వినడమంటే విరక్తి.
జ. హారికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.
4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.
5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

డీఎస్సీ సోషల్ స్టడీస్ ప్రత్యేకం

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు

2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
ఎ) గంగా సింధూ మైదానం
బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
సి) కృష్ణా– గోదావరి డెల్టా మైదానం
డి) గంగా–బ్రహ్మపుత్ర మైదానం

3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
బి) కొంగునాడు (తమిళనాడు)
సి) దక్షిణ తెలంగాణ
డి) వయనాడు (కేరళ)

4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
బి) కొండ చరియలు విరిగిపడటం
సి) వరదలు రావడం
డి) కరువుకాటకాలు సంభవించడం

5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు సంబంధించనిది ఏది?
ఎ) విపత్తులు రాకుండా ఆపడం
బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
డి) పైవేవీ కావు

6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
ఎ) అల బి) ప్రమాదం
సి) సముద్రం డి) రేవు

7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
డి) పైవన్నీ సరైనవే

8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం

9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
బి) ప్రజల వలసలు పెరుగుతాయి
సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
డి) పైవేవీ కావు

10. IWMPను విస్తరించండి.
ఎ) Integrated Watershed Management Programme
బి) Internal Water Management Programme
సి) Integrated Water Maintenance Project
డి) Internal Watershed Management Project

11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
సి) లాటిన్ డి) ఇటాలియన్

12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
ఎ) భూకంప నాభి
బి) భూకంప అధికేంద్రం
సి) భూకంప ద్రోణి
డి) భూకంప పరివాహం

13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) M తరంగాలు డి) L తరంగాలు

14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) T తరంగాలు డి) L తరంగాలు

15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
ఎ) ప్రాథమిక తరంగాలు
బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
డి) చర్యశీలా తరంగాలు

16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
సి) భూకంప నాభి లోతు 300కి.మీ.– 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
డి) భూకంప అధికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు

17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
ఎ) హిమ సంపాతాలు
బి) భూపాతాలు
సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
డి) పైవేవీ కావు

18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) అల్యూషియన్ ద్వీపాలు
బి) కాకసస్ పర్వతాలు
సి) కురైల్ ద్వీపాలు డి) అక్లైషీ పర్వతాలు

19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర– 1967)
బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్– 1991)
సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర– 1993)
డి) భుజ్ భూకంపం(గుజరాత్– 2001)

20. 'ఫుజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
ఎ) భూకంపాలు బి) టోర్నెడోలు
సి) సునామీలు డి) భూపాతాలు

21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
సి) మే 10 డి) జూన్ 27

22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
ఎ) 800 కి.మీ./గం.
బి) 500 కి.మీ./గం.
సి) 1000 కి.మీ./గం.
డి) 200 కి.మీ./గం.

23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
ఎ) ఇవా (హవాయి)
బి) హోనోలులు (హవాయి)
సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా

24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
ఎ) 2005 బి) 2006
సి) 2008 డి) 2009

25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
ఎ) హైదరాబాద్ బి) చెన్నై
సి) న్యూఢిల్లీ డి) ముంబై

26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
ఎ) సహాయక చర్యలు చేపట్టడం
బి) నియంత్రణ
సి) పునరావాసం కల్పించడం
డి) ఉపశమన చర్యలు

27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) కేంద్ర హోం మంత్రి
బి) కేంద్ర రక్షణ మంత్రి
సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
డి) ప్రధానమంత్రి

28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) ప్రమాదకరమైన పక్షి
బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
డి) శాంతి దేవత

29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
ఎ) 100 బి) 1000
సి) 10 డి) 10,000

30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
ఎ) కత్రినా బి) టిప్
సి) భోలా డి) ఐలా

31. భూకంప సముద్ర తరంగం అంటే?
ఎ) భూకంపం బి) సునామీ
సి) టోర్నెడో డి) భూపాతం

32. 'టోర్నెడో' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
సి) భయంకరమైన ఉరుము
డి) ఉరుముల తుఫాను

33. అతి తీవ్రమైన టోర్నెడోల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
ఎ) 100 పైన బి) 200 పైన
సి) 300 పైన డి) 500 పైన

34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
ఎ) సునామీ బి) భూపాతం
సి) వరదలు డి) టోర్నెడో

35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టోర్నెడోలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్

36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూసహజ ప్రకంపనలు
బి) అటవీ నిర్మూలన
సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం

37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
ఎ) 2000-2010 బి) 1990-2000
సి) 2005-2015 డి) 2010-2020

38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్వేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
ఎ) ఎట్నా బి) క్రాకటోవా
సి) కిలిమంజారో డి) హెల్యాకోలా

39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
సి) బారెన్ డి) మానాలోవా

40. 'మధ్యధరా సముద్రపు ద్వీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
సి) నార్కొండం డి) ఫ్యూజియామా

41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
ఎ) ఢాకా బి) కొలంబో
సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ

42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
ఎ) యూఎన్‌వో
బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్

43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
ఎ) ఉపశమన చర్యలు
బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి 2) డి 3) ఎ 4) డి 5) ఎ
6) డి 7) డి 8) బి 9) డి 10) ఎ
11) బి 12) ఎ 13) ఎ 14) డి 15) సి
16) ఎ 17) డి 18) బి 19) డి 20) బి
21) బి 22) ఎ 23) బి 24) ఎ 25) సి
26) బి 27) డి 28) సి 29) ఎ 30) సి
31) బి 32) డి 33) డి 34) డి 35) సి
36) ఎ 37) బి 38) ఎ 39) ఎ 40) బి
41) డి 42) సి 43) బి

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా

2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
ఎ) 6.0 బి) 7.0
సి) 8.0 డి) 9.0

3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
ఎ) మౌంట్ వెసూవియస్
బి) స్ట్రాంబోలి
సి) మౌంట్ కిలిమంజారో
డి) ఫ్యూజియామా

4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
సి) సైక్లోన్లు డి) విల్లీ–విల్లీ


5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
ఎ) S తరంగాలు బి) M తరంగాలు
సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ



అంకెలు కలపండి రంగులు వేయండి





నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?




గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలిలోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



త్రికోణాలు: 28



ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.




అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర






అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి



ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె

